ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
18-11-2024
సోమవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 73 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస!

- సీఎం ఇంటిపై దాడి - మంత్రుల నివాసాలపై దాడులు..
- ఆందోళనలతో మణిపూర్ ఉక్కిరిబిక్కిరి..
- కర్ఫ్యూ, ఇంటర్నెట్ సస్పెన్షన్..

మణిపూర్ మళ్లీ అట్టుడుకుతోంది! ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ వ్యక్తిగత నివాసాన్ని ముట్టడించేందుకు అల్లరిమూకలు ప్రయత్నించడంతో శనివారం మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది జనాన్ని చెదరగొట్టేందుకు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటన జరిగిన సమయంలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తన నివాసంలో లేరని, ఆయన కార్యాలయంలో సురక్షితంగా ఉన్నారని ధృవీకరించారు. హింసాత్మక ఘటనల నేపథ్యంలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు.

...మిగతాది 2 లో

# రాజకీయాల నుండి తప్పుకుంటా..!

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

**తెలంగాణలో బీజేపీ ఎదుగుతుంటే ఓర్వలేక.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి తొక్కేస్తున్నారని.. కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్, రేవంత్ కుటుంబానికి వ్యాపార సంబంధాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. తాను నిరూపిస్తానని, లేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు.**



2 లో

**జయభేరి, సంగారెడ్డి:**
కేసీఆర్, రేవంత్ కుటుంబానికి మధ్య వ్యాపార సంబంధాలున్నాయని.. కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను నిరూపిస్తా.. కేసీఆర్ ఫ్యామిలీ రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధమా? అని ప్రశ్నించారు. తనకు, రేవంత్ మధ్య వ్యాపార సంబంధాలున్నాయని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని బండి సంజయ్ స్పష్టం చేశారు. సంగారెడ్డిలో పర్యటించిన బండి సంజయ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఢిల్లీలో సెటిల్‌మెంట్.. కేటీఆర్ అరెస్ట్... కథ కంచికే. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఈ ఫార్ములా, ధరణి స్కాం కేసులన్నీ గాలికే. కలెక్టర్‌పై దాడి సూత్రధారి కేటీఆర్ అని తెలినా అరెస్ట్ చేయకపోవడం సిగ్గు చేటు. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకపోవడం సర్కార్ చేతగానితనమే. రాష్ట్రంలో ఆర్‌కే బ్రదర్స్ పాలన నడుస్తోంది.

# మూసీ ప్రాజెక్ట్ వద్దంటున్నారంటే..

## గుజరాత్ మోడల్ ఫెయిల్ అయ్యిందా...



**మూసీ పరివాహక బస్తీల్లో బీజేపీ నేతలు బస్తీ నిద్ర చేశారు. సీఎం రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించి ఒకరోజు బస్తీ నిద్ర చేశారు. అయితే.. బీజేపీ నేతల బస్తీ నిద్రపై ముఖ్యమంత్రి స్పందించారు. కిషన్ రెడ్డి, బీజేపీపై సెటైర్లు వేశారు. మూసీ ప్రాజెక్టుకు ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు.**

బీజేపీ నేతల బస్తీ నిద్రపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కిషన్ రెడ్డి టార్గెట్‌గా రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. సబర్మతి ప్రక్షాళనపై కిషన్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. గుజరాత్ మోడల్ దేశానికి ఆదర్శమంటున్నారు.. మూసీ ప్రాజెక్ట్‌కు మాత్రం ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ వద్దంటున్నారంటే.. గుజరాత్ మోడల్ ఫెయిల్ అయ్యిందా అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మూసీని బాగుచేయడం బీజేపీకి ఇష్టం లేదన్న రేవంత్ రెడ్డి.. మహారాష్ట్ర ప్రజలను మోసంచేసేలా షిండేను వాడుకున్నారని.. తెలంగాణలో కిషన్‌రెడ్డిని

...మిగతాది 2 లో



# ఏపీలో కిశోరి బాలిక వికాసం ప్రోగ్రాం పునఃప్రారంభం

**ఆంధ్రప్రదేశ్‌లో మిషన్ వాత్సల్య పథకం కింద కిశోరి బాలిక వికాసం ప్రోగ్రాం పునఃప్రారంభం అయ్యింది. ఈ మేరకు అన్ని కలెక్టర్లకు రాష్ట్ర సచివాలయాల శాఖ ఆదేశాలు ఇచ్చింది. ఈ కార్యక్రమం అమలుకు సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొంది.**

గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం (జీఎస్‌డబ్ల్యూఎస్) డిపార్ట్‌మెంట్ మిషన్ వాత్సల్య పథకం కింద కిశోరి బాలిక వికాసం ప్రోగ్రాం పునఃప్రారంభించింది. ఈ మేరకు జీఎస్‌డబ్ల్యూఎస్ శాఖ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా రిసోర్స్ గ్రూప్‌ల ద్వారా మండల రిసోర్స్ గ్రూపులకు శిక్షణ ఇవ్వాలని, మండల రిసోర్స్ గ్రూపుల ద్వారా విలేజ్ రిసోర్స్ గ్రూప్‌లు శిక్షణ ఇవ్వాలని సూచించారు. స్కూల్, కాలేజీలకు వెళ్లని బాలికలను గ్రూప్‌గా మహిళా పోలీస్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. కిశోరి బాలికా వికాసం కార్యక్రమానికి సంబంధించి నవంబర్ 30లోపు విలేజ్ రిసోర్స్ గ్రూప్‌లకు మండల రిసోర్స్ గ్రూప్‌లు శిక్షణ పూర్తి

...మిగతాది 2 లో

# దేశ ప్రజలకు అలర్ట్..

## అలా చెయ్యకపోతే రూ.10 లక్షల ఫైన్.. IT శాఖ హెచ్చరిక




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 ఎన్నికల్లో తాను ప్రధాని అయితే విదేశాల్లో నల్లధనాన్ని ఇండియాకి రప్పిస్తానన్నారు. ఆ మాట తర్వాత ఆయన 3సార్లు ప్రధాని అయ్యారు. కానీ నల్లధనం మాత్రం రాలేదు. మధ్యలో నోట్ల రద్దు చేశారు. అయినా ఫలితం రాలేదు. తాజాగా మరో ప్రయత్నం జరుగుతున్నట్లు కనిపిస్తోంది. భారత ఆదాయపు పన్ను శాఖ.. పన్ను చెల్లింపుదారులకు కీలక హెచ్చరిక చేసింది. ఇకపై ఇన్‌కంటాక్స్ రిటర్న్ ఫైల్ చేసేటప్పుడు, విదేశాల్లో ఉన్న ఆస్తులు, ఆదాయ వివరాలు బయటపెట్టకపోతే, రూ.10 లక్షల ఫైన్ వేస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించి 2015లో వచ్చిన బ్లాక్ మనీ (బయటపెట్టని విదేశీ ఆదాయం, ఆస్తులు), టాక్స్ విధింపు చట్టాన్ని ఐటీ శాఖ గుర్తుచేసింది. ఈ చట్టం కింద ఫైన్ వేస్తామని తెలిపింది. దీన్ని హెచ్చరికగా కాకుండా.. ఒక అవగాహనా కార్యక్రమంగా ఐటీ శాఖ చెబుతోంది. శనివారం ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద ప్రజల్లో అవగాహన కల్పిస్తూ..

...మిగతాది 2 లో

# తగ్గిన బంగారం ధర



యూఎస్ డాలర్ బలపడటం, బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటి ప్రపంచ ఆర్థిక సంకేతాల నేపథ్యంలో పసుపు (gold) లోహానికి సవాళ్లను ఎదురవుతున్నాయి. దేశంలో పెళ్లిళ్ల సీజన్ వచ్చిన నేపథ్యంలో అనేక మంది ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు తగ్గించారు. దీంతోపాటు బలమైన US డాలర్, US ట్రెజరీ దిగుబడులు పెరగడం వంటి పలు అంశాల నేపథ్యంలో పసడి ధరలు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్లోబల్ మార్కెట్లో గత కొన్ని రోజులుగా పసిడి ధరలు దాదాపు రూ. 6,000 పతనం కావడం విశేషం. గోల్డ్ ధరలు భారీగా తగ్గిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

**నేటి బంగారం ధరలు**

ఇక నేటి ధరల విషయానికి వస్తే ఆదివారం బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. కానీ సోమవారం ఉదయం 6.20 గంటల నాటికి స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ల 10 బంగారం గ్రాముల ధర 60 రూపాయలు తగ్గిపోయి రూ. 75,740కి చేరగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస!

మణిపూర్ లాంఫెల్ సనకీతేల్‌లోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సపమ్ రంజన్ నివాసంపై కూడా ఒక గుంపు దాడి చేసింది. వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ మంత్రి ఎల్ సుసింద్రో సింగ్ ఇంటిని లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ అల్లుడు, బీజేపీ శాసనసభ్యుడు ఆర్ కె ఇమో సగోల్ బంద్ ఇంటి ముందు కూడా నిరసనకారులు గుమిగూడారు. మణిపూర్ కీషాంథాంగ్‌లోని టిడిమ్ రోడ్డులోని స్వతంత్ర శాసనసభ్యుడు సపమ్ నిషికాంత సింగ్ ఇంటి ముందు గుమిగూడిన కొందరు హింసకు పాల్పడ్డారు. నిషికాంత సింగ్ కు చెందిన స్థానిక వార్తాపత్రిక కార్యాలయంపై ఆందోళనకారులు దాడి చేయడంతో దాని తాత్కాలిక నిర్మాణాలు దెబ్బతిన్నాయి. ఈ దాడులు నిరసనకారుల్లో పెరుగుతున్న అసంతృప్తిని నొక్కిచెప్పాయి! రాష్ట్రంలో పెరుగుతున్న హింసను నియంత్రించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వస్తున్నాయి.

మణిపూర్‌లో హింస పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం శనివారం సాయంత్రం 4:30 గంటల నుంచి ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్ జిల్లాల్లో కర్ఫ్యూ విధించింది. విద్వేషపూరిత ప్రసంగాల వ్యాప్తిని అరికట్టడానికి, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో రెచ్చగొట్టే వీడియోల ప్రసారాన్ని నిరోధించడానికి ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, కక్చింగ్, కాంగ్‌పోక్‌పీ చురాచంద్పూర్ జిల్లాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను నిలిపివేశారు. నవంబర్ 11న భద్రతా దళాలు 10 మంది హ్మార్ పురుషులను చంపారు. ఆ ప్రదేశానికి సమీపంలోని నిర్వాసిత ప్రాంతం శిబిరం నుంచి ఆరుగురు మైతే జాతి వారు అదృశ్యమై చివరికి వారి మృతదేహాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిణామాలు మణిపూర్‌లో తాజా హింసకు కారణమెయ్యాయి. హతమైన వారిని భద్రతా దళాలు మిలిటెంట్లుగా అభివర్ణించాయి, అయినప్పటికీ కుకిజో కమ్యూనిటీ వారు గ్రామ వాలంటీర్లు అని పేర్కొంది. కుకీ మిలిటెంట్లు అపహరించిన ఆరుగురు మైతే బాధితుల్లో 25 ఏళ్ల మహిళ, ఆమె ఇద్దరు పిల్లలు, 31 ఏళ్ల మహిళ, ఆమె కుమార్తె, 60 ఏళ్ల మహిళ ఉన్నారు. సోమవారం జిరిబామ్ నుంచి గల్లంతైన ఆరుగురిలో ఒకరిగా భావిస్తున్న ముగ్గురి మృతదేహాలు జిరి నదిలో తేలియాడుతూ కనిపించాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అసోంలోని సిల్చార్ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. హింసాత్మక ప్రాంతాల్లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం (ఏఎఫ్ ఎస్ పీఏ)ని తిరిగి విధించడంతో ప్రజల నిరాశ మరింత పెరిగింది. ఘర్షణను తగ్గించడంలో, ఏఎఫ్ఎస్‌పీఏ తిరిగి రావడాన్ని వ్యతిరేకించడంలో మంత్రులు, శాసనసభ సభ్యులు విఫలమయ్యారని నిరసనకారులు విమర్శించారు.

## రాజకీయాల నుండి తప్పుకుంటా..!

రైతుల సమస్యను పక్కదారి పట్టించేందుకే దాడులు తెరపైకి తెచ్చారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 'బీఆర్ఎస్ విధ్వంసకర పార్టీ. దాడులతో ప్రజల ప్రాణాలాతో చెలగాటాలాడుతోంది. గ్రూప్ 1, కానిస్టేబుల్ ఆందోళన లోనూ బీఆర్ఎస్ విధ్వంసం చేయాలనుకుంది. ఓ రెండు రోజులు నేను కాళ్ల నొప్పితో కనపడలేదు. దానికి బీఆర్ఎస్ వాళ్లు రాద్ధాంతం చేస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ సంగతి చెబుతామని వచ్చాను. లేచినా, పడుకున్న బీఆర్ఎస్ నేతలకు నేను గుర్తుకు వస్తున్నా' అని బండి సంజయ్ సెటైర్లు వేశారు. 'ధాన్యం కొనుగోలు చేయట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు టార్గెట్ పెట్టుకుంది. ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంతో దళారులకు తక్కువ ధరకు రైతులు అమ్ముకున్నారు. ఎన్నికల సమయంలో ధాన్యానికి 500 బోనస్ అని చెప్పి.. ఇప్పుడు సన్న వడ్లకే అని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది' అని బండి సంజయ్ విమర్శించారు. 'తెలంగాణలో బీఆర్ఎస్‌ను నిషేధించాలి. రాష్ట్ర ప్రజలారా వాస్తవాలు ఆలోచించండి.. ప్రతీ విషయంలో బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోంది. నేను కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నా.. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు అప్పగించే అవకాశాల్లేవ్. వేరే వారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారు. ఎవరికి ఇచ్చినా.. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తాం. తెలంగాణలో అధికారంలోకి వస్తాం' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## మూసీ ప్రాజెక్ట్ వద్దంటున్నారంటే..

వాడుకుంటున్నారు అని విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక బస్తీల్లో బీజేపీ నేతలు బస్తీ నిద్ర చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి ఒకరోజు నిద్ర చేశారు. మూసీ ప్రక్షాళన చేయండని.. పేదల ఇళ్లను కూల్చకండి అనే నినాదంతో.. బస్తీ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి మూసీ నిర్వాసితులతో కలిసి భోజనం చేశారు. మొత్తం 20 బస్తీల్లో ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబర్‌పేట తులసీ రామ్ నగర్‌లో కిషన్ రెడ్డి, ఓల్డ్ మలక్‌పేట శాలివాహన నగర్ లో రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్, ఎల్బీనగర్ ఫణిగిరికాలనీలో ఎంపీ ఈటల రాజేందర్, రాజేంద్రనగర్‌లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బస్తీ నిద్ర చేశారు. బస్తీ నిద్ర సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 'మూసీ పరివాహక ప్రాంత ప్రజలపై ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. బుల్డోజర్లు వస్తాయనీ సీఎం ప్రకటించారు. ప్రజలు బిక్కు బిక్కు మంటూ బతుకుతున్నరు. శంకరమ్మ ఇంట్లో రాత్రి బస చేశా. ఆమెకు నలుగురు కొడుకులు ఉన్నారు. డబుల్ బెడ్ రూం ఇస్తే ఎలా? ఇండ్లు కూల్చివేస్తారనే భయంతో పది మంది గుండె పోటుతో చనిపోయారు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

'రాహుల్‌కు సూటి ప్రశ్న.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూల్చడమేనా? ఈ పది నెలల కాలంలో ఒక్క ఇళ్లు కట్టలేదు. బీజేపీ మూసీకి వ్యతిరేకమని ప్రచారం చేస్తున్నారు. వేలాది ఇళ్లు కూల్చేయాల్సి వస్తుంది. మూసీ ప్రక్షాళనకు వేల కోట్లు ఎక్కడ నుంచి తెస్తారు? ఇప్పటికి మూసీ డీపీఆర్ రాలేదు. ఫస్ట్ మూసీలో డ్రైనేజీ నీళ్లు, కాలుష్యం రాకుండా చేయండి. సీఎం, మంత్రులు, వివిధ అపార్ట్ మెంట్‌ల డ్రైనేజీ మూసీలో కలుస్తుంది' అని కిషన్ రెడ్డి వివరించారు. 'ఇళ్లన్నీ కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారా? నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు అందించాలి. ముఖ్యమంత్రికి మూసీ ప్రక్షాళన సలహా ఎవరిచ్చారో? ప్రభుత్వం పట్టింపులకు పోవద్దు. బీజేపీపై కోపంతో పేదల ఇళ్లు కూల్చొద్దు. గతంలో కేసీఆర్ ప్రగల్భాలు పలికారు. ఇప్పుడు ఫామ్ హౌస్‌కు వెళ్లిపోయాడు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అని భూటకపు హామీలు ఇచ్చింది. మహారాష్ట్రకు వెళ్లి సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఇచ్చిన హామీలు లు చేశామని చెబుతున్నారు. 420 సబ్ గ్యారంటీల పక్కన చేర్చొద్దు' కేంద్రమంత్రి హితవు పలికారు. 'వంద సంవత్సరాల క్రితం నిజాం రిటర్నింగ్ వాల్ కట్టాడు. ఇప్పుడు అదే విధంగా మూసీ ప్రక్షాళన చేయాలి. రేవంత్ రెడ్డి ఒక్క టర్మే సీఎం. సంఘ విద్రోహుల మీద బుల్డోజర్ ఎక్కించాలి. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదు. ఇండ్లు కూల్చకుండా, పేదవాళ్లు నష్టపోకుండా మూసీ ప్రక్షాళన చేయాలనేదే మా డిమాండ్' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## దేశ ప్రజలకు అలర్ట్..

202425లో ఫైల్ చేసే ITRలో విదేశీ ఆస్తులు, ఆదాయాల వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలని స్పష్టం చేసింది. ఐటీ శాఖ ఆలోచన మంచిదే. నిజంగా విదేశాల్లో ఆస్తులు, ఆదాయం వచ్చేవారు ఆ విషయాలు వెల్లడిస్తారు. కానీ నల్లధనాన్ని దాచిన వారు ఆ వివరాలు ఇవ్వాలనుకోరు. అవసరమైతే రూ.10లక్షల ఫైన్ కట్టేందుకు కూడా వెనకాడరు. ఎందుకంటే.. కేంద్రం విదేశాల్లో ఆస్తులు ఉన్న వారు తమ బ్యాంక్ అకౌంట్ల వివరాలు, క్యాష్ వివరాలు, కలిగివున్న కాంట్రాక్టులు, ఆదాయాలకు సంబంధించిన వివరాలు, వ్యాపారాలు, స్థిరాస్థులు, కస్టోడియల్ అకౌంట్లు, ఈక్విటీ, డెట్ ఇంట్రస్టులు, ట్రస్టులు ఇలాంటి వివరాలన్నీ ఇవ్వాలని తెలిపింది. చాలా మంది వీటిని ఇవ్వడానికి ఇష్టపడరు. ఎందుకంటే వీటిలో బ్లాక్ మనీ చాలా ఉంటుంది.

ఈ వివరాలు ఇవ్వడం అనేది తప్పనిసరి అనీ.. ITRలోని ఫారిన్ అసెట్ (FA) లేదా.. ఫారిన్ సోర్స్ ఇన్‌కమ్ (FSI) కింద ఇవ్వాలని కేంద్రం చెప్పింది. విదేశీ ఆదాయం.. పన్ను పరిమితి కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. ఆ వివరాలు ఇవ్వాల్సిందే అని ఐటీ శాఖ చెప్పింది. ఇప్పటికే 202425కి సంబంధించి ITR ఫైల్ చేసి ఉంటే, వారికి ఈ వివరాలు కూడా చెప్పాలని చెబుతూ.. SMS లేదా ఈమెయిల్ పంపుతామని చెప్పింది. విదేశాల్లో ఉన్న భారతీయుల ఆస్తులు, ఆదాయాలపై ఒక అవగాహన వచ్చేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు ఐటీ శాఖ తెలిపింది. ఐతే.. నల్లధనం వివరాలు తెలుసుకునేందుకే ఈ నిర్ణయం అనే అభిప్రాయం ఉంది. మరి ఎంతమంది నిజం చెబుతారో ITRలను పరిశీలించాకగానీ తెలియదు. సవరించిన ఐటీఆర్ ఫైల్ చెయ్యడానికి చివరి తేదీ డిసెంబర్ 31, 2024గా ఉంది.

# జైలు, పాదయాత్రలపైనే తెలుగు నేతల ఆశలు

జైలుకు వెళ్లడం, పాదయాత్రలు చేయడం.. రాజకీయ నాయకులకు ఫ్యాషన్‌గా మారింది. జైలుకు వెళ్లినా.. పాద యాత్ర చేసిన గెలిచి సీఎం అవుతామని భావిస్తున్నారు. గతంలో అయ్యారు కూడా. అందుకే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కీలక నేతలు జైలుకు వెళ్లడానికి తహతహలాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. విభజిత తెలుగు రాష్ట్రాల్లో అధికారంలోకి రావడానికి నేతలు మొన్నటి వరకు పాదయాత్రలు చేశారు. ప్రజల్లోకి వెళ్లడం నేతలకు కలిసి వస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలను గెలిపిస్తోంది. నేతలను సీఎంలను చేస్తోంది.





✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 17:

జైలుకు వెళ్లడం, పాదయాత్రలు చేయడం.. రాజకీయ నాయకులకు ఫ్యాషన్‌గా మారింది. జైలుకు వెళ్లినా.. పాద యాత్ర చేసిన గెలిచి సీఎం అవుతామని భావిస్తున్నారు. గతంలో అయ్యారు కూడా. అందుకే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కీలక నేతలు జైలుకు వెళ్లడానికి తహతహలాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. విభజిత తెలుగు రాష్ట్రాల్లో అధికారంలోకి రావడానికి నేతలు మొన్నటి వరకు పాదయాత్రలు చేశారు. ప్రజల్లోకి వెళ్లడం నేతలకు కలిసి వస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలను గెలిపిస్తోంది. నేతలను సీఎంలను చేస్తోంది. 2003లో వైఎస్ఆర్ చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీలాపడిన కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహం తెచ్చింది. 2004లో అధికారంలోకి వచ్చింది. వైఎస్సార్ సీఎం అయ్యారు.

ఇక 2013లో జగన్ కూడా ఏపీలో పాదయాత్ర చేశారు. అయితే 2014లో అధికారంలోకి రాలేదు. 2018 మళ్లీ యాత్ర చేశారు. ఈసారి అధికారం వరించింది. జగన్ సీఎం అయ్యారు. ఇక 2022లో తెలంగాణ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రం కాంగ్రెస్‌ను పదేళ్ల తర్వాత ఎలంగాణలో అధికారంలోకి తెచ్చింది. అయితే భట్టి సీఏ కాలేదు. డిప్యూటీ సీఎంతో సరిపెట్టుకున్నారు. ఇక 2024ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా లోకేశ్ యువగళం పేరుతో పాదయాత్ర చేశారు. దీంతో ఆశించిన ఫలితాలు వచ్చాయి. టీడీపీ మళ్లీ పుంజుకుంది. అధికారం చేపట్టింది. చంద్రబాబు సీఎం అయ్యారు. లోకేశ్ ముఖ్యమై మంత్రి అయ్యారు.

**2004లో అధికారంలోకి వచ్చింది. వైఎస్సార్ సీఎం అయ్యారు. ఇక 2013లో జగన్ కూడా ఏపీలో పాదయాత్ర చేశారు. అయితే 2014లో అధికారంలోకి రాలేదు. 2018 మళ్లీ యాత్ర చేశారు. ఈసారి అధికారం వరించింది. జగన్ సీఎం అయ్యారు. ఇక 2022లో తెలంగాణ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రం కాంగ్రెస్‌ను పదేళ్ల తర్వాత ఎలంగాణలో అధికారంలోకి తెచ్చింది. అయితే భట్టి సీఏ కాలేదు. డిప్యూటీ సీఎంతో సరిపెట్టుకున్నారు. ఇక 2024ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా లోకేశ్ యువగళం పేరుతో పాదయాత్ర చేశారు. దీంతో ఆశించిన ఫలితాలు వచ్చాయి. టీడీపీ మళ్లీ పుంజుకుంది. అధికారం చేపట్టింది. చంద్రబాబు సీఎం అయ్యారు. లోకేశ్ ముఖ్యమై మంత్రి అయ్యారు...**

ఇక జైలుకు వెళ్లినా సీఎం అవుతామనే అభిప్రాయం ఉంది. జైలుకు వెళితే పవర్ ఫుల్ అని నేతలు భావిస్తున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయకుడు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లొచ్చాక సీఎం అయ్యారు. పాదయాత్ర చేయడం కష్టమైన పని, జైలుకు వెళ్లడం ఈజీ బాగా విశ్రాంతి దొరకడంతో పాటు మైలేజీ వస్తుంది. ఇది కేసీఆర్, జగన్‌కు బాగా అర్థమైంది. రేవంత్‌ను అరెస్టు చేయించిన కేసీఆర్ పార్టీని గెలిపించలేదు. చంద్రబాబును అరెస్ట్ చేసి జగన్ కూడా పార్టీని గెలిపించలేకపోయారు. దీంత ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు కీలక నేతుల జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారు.

**కేటీఆర్, జగన్ ఉత్సాహం..**

రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వైసీపీ అధినేత జగన్ తాము మళ్లీ అధికారంలోకి రావాలంటే పాదయాత్ర చేయాలి లేదా జైలుకు వెళ్లాలని భావిస్తున్నారు. పాదయాత్ర ఇప్పుడు కష్టంగా ఉంది. దీంతో జైలుకు వెళ్లడమే మేలని భావిస్తున్నారు. ఇందుకు తహతహలాడుతున్నారు. ఉత్సాహం చూపుతున్నారు. ఫార్ములా-1 ఈ రేసింగ్ వ్యవహారంలో తాను జైలుకు వెళ్లడానికి రెడీ అని కేటీఆర్ అంటున్నారు. జైల్లో యోగా చేసి ఫిట్‌గా మారి రెండు నెలల్లో బయటకు వస్తానని చెప్పుకుంటున్నారు. తర్వాత పాదయాత్ర చేస్తానని అంటున్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఫార్ములా రేసు కేసుతోపాటు తాజాగా వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్‌పై దాడి కేసులో కేటీఆర్‌ను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈమరకు బీఆర్ఎస్‌న నేతలు కూడా మానసికంగా సిద్ధమవుతున్నారు. ఏరోజైనా కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉంది.

ఇక ఏపీలో కూటమి ప్రభుత్వం సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేస్తోంది. దీంతో వైసీపీ అధినేత జగన్.. తాడేపల్లి ప్యాలెస్‌లో మీడియా సమావేశం నిర్వహించి సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. ఎంత మందిని అరెస్టు చేసినా ప్రశ్నించడం ఆగదని హెచ్చరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అందరూ సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే పోస్టులు పెట్టాలి అని సూచించారు. అరెస్ట్ అయితే పార్టీ అండగా ఉంటుందని వెల్లడించారు. అరెస్టు చేయదలిస్తే.. ముందుగా తనతోనే మొదలు పెట్టాలని జగన్ సీఎం చంద్రబాబుకు సవాల్ విసిరారు. ఇక అసెంబ్లీలో అడుగు పెడితే అనర్హత వేటు వేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. దమ్ముంటే అనర్హత వేటు వేయాలని సవాల్ చేశారు.

**కేడర్‌లో ఊపు తెచ్చేందుకే..**

ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్, వైసీపీలు రెండు రాష్ట్రాల్లో డీలా పడ్డాయి. వాటిని జాకీలు పెట్టి లేపేందుకు నేతలు యత్నిస్తున్నారు. క్యాడర్‌లో ధైర్యం నింపేందకు యత్నిస్తున్నారు. ఈ క్రమంలో చిన్న నేతల అరెస్టుతో లాభం ఉండదని, తాము జైలుకు వెళితే పార్టీల్లో భావోద్వేగాలు రగిలి మళ్లీ ఉత్సాహం వస్తుందని కేటీఆర్, జగన్ భావిస్తున్నారు.


## తగ్గిన బంగారం ధర

రూ. 69,440కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 75,590కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 69,280కి చేరింది. ఇదే సమయంలో వెండి ధరలు కిలోకు 100 రూపాయలు తగ్గాయి. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న బంగారం, వెండి రేట్ల గురించి ఇక్కడ చుద్దాం. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్) ముంబైలో రూ. 75,590, రూ. 69,280, ఢిల్లీలో రూ. 75,740, రూ. 69,440, హైదరాబాద్‌లో రూ. 75,590, రూ. 69,280, విజయవాడలో రూ. 75,590, రూ. 69,280, వడోదరలో రూ. 75,640, రూ. 69,340, కోల్‌కతాలో రూ. 75,590, రూ. 69,280, బెంగళూరులో రూ. 75,590, రూ. 69,280, చెన్నైలో రూ. 75,590, రూ. 69,280, కేరళలో రూ. 75,590, రూ. 69,280, పూణేలో రూ. 75,590, రూ. 69,280.

**ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు)** సూరత్‌లో రూ. 89,400, ముంబైలో రూ. 89,400, తిరుపతిలో రూ. 89,900, హైదరాబాద్‌లో రూ. 89,900, విజయవాడలో రూ. 89,900, వడోదరలో రూ. 89,400, పాట్నాలో రూ. 89,400, అహ్మదాబాద్‌లో రూ. 89,400, ఢిల్లీలో రూ. 89,400, చెన్నైలో రూ. 89,900, కోల్‌కతాలో రూ. 89,400, కేరళలో రూ. 89,900, గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

## ఏపీలో కిశోరి బాలిక వికాసం

చేయాలి. ఇప్పటికే జిల్లా స్థాయి శిక్షణ పూర్తి అయిందని పేర్కొన్నారు. గ్రామ, వార్డు, అంగన్‌వాడీ కేంద్రాలలో అందుబాటులో ఉన్న బాలికలతో పాఠశాల, కాలేజీలకు దూరంగా ఉన్న బాలికల గ్రూపులను ఏర్పాటు చేసే బాధ్యతను మహిళ పోలీస్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, విలేజ్, వార్డు సెక్రటేరియట్ కార్యదర్శులకు అప్పగించినట్లు తెలిపారు. ఆ బాలికల గ్రూప్‌లకు మహిళా పోలీసులు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ గ్రూప్ బాలిక విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రుతుక్రమ పరిశుభ్రత, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ఆత్మరక్షణ, వృత్తి విద్య, జీవనోపాధి అవకాశాలు మొదలైన పిల్లల సమస్యలపై చర్చిస్తుంది. అందుకోసం ఈ గ్రూప్ ప్రతి 15 రోజులకు ఒకసారి (రెండో, నాలుగో శనివారాల్లో) అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశం అవ్వాలని సూచించారు. దీనికి సంబంధించి అన్ని గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం జిల్లా ఇన్ ఛార్జ్ అధికారులకు, డీఎల్‌డీవోఎస్‌లకు అన్ని జిల్లా కలెక్టర్లు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయి శిక్షణలను పూర్తి చేయడానికి, అలాగే గ్రామ, వార్డు, అంగన్‌వాడీ కేంద్రాలలో అందుబాటులో ఉన్న స్కూల్, కాలేజీలకు దూరంగా ఉన్న బాలికలతో గ్రూప్‌లను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.



# దెయ్యం భయం

- ములుగు జిల్లా జంగాలపల్లిలో దెయ్యం భయం.. 2 నెలల్లో 20 మంది మృతి!
- అది ప్రశాంతమైన గ్రామం. చుట్టూ పచ్చని చెట్లు, పంట పొలాలతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఏం జరిగిందో ఏమో.. అలాంటి గ్రామంలో కేవలం 2 నెలల్లోనే 20 మంది చనిపోయారు. దీంతో ఆ గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

✍ జయభేరి, ములుగు :

ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి దెయ్యం భయం పట్టుకుంది. దీంతో గ్రామస్తులు వణికిపోతున్నారు. జంగాలపల్లిలో వరుసగా మరణాలు సంభవిస్తున్నాయి. దీంతో గ్రామానికి కీడు సోకిందని గ్రామస్తులు చెబుతున్నారు. కేవలం 2 నెలల కాలంలో 20 మంది వరకు మరణించారని అంటున్నారు. చనిపోయిన వారంతా దెయ్యానికి బలయ్యారు నమ్ముతున్నారు.

గ్రామానికి కీడు సోకిందని.. కీడు నివారణకు గ్రామ దేవతలకు, బొడ్రాయికి పూజలు చేయాలని చర్చించుకుంటున్నారు. ఇక్కడే ఉంటే మరణం తప్పదని భావిస్తున్న కొంతమంది ఊరి నుంచి విడిచివెళ్తున్నారు. ఇలా ఊరి విడిచి వెళ్తున్న వారిలో విద్యావంతులు కూడా ఉన్నారు. గ్రామం నుంచి ఎవరు ఆసుపత్రికి వెళ్లినా.. శవంగానే తిరిగి వస్తున్నారని ఆ ఊరి ప్రజలు చెబుతున్నారు.

గతనెల రెండో వారం నుంచి ఇప్పటి వరకు గ్రామానికి చెందిన 20 మంది చనిపోయారని.. అక్కడి ప్రజలు చెబుతున్నారు. అందరూ జ్వరం బారిన పడి ప్రాణాలు వదిలేశారని అంటున్నారు.నాలుగైదు రోజులకు ఒకరు గ్రామంలో మృతి చెందుతున్నారని, ఏ క్షణంలో ఎవరి మరణ వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు.

ఇంత జరుగుతున్నా తమ గ్రామానికి ఎవరూ రావడం లేదని ప్రజలు చెబుతున్నారు. 20 మంది చనిపోయినా మంత్రి సీతక్క ఇప్పటివరకు రాలేదని అంటున్నారు. అటు అధికారులు కూడా ఈ గ్రామంవైపు కన్నెత్తి చూడటం లేదని చెబుతున్నారు. జ్వరాలకు కారణం ఏంటనే దానిపై ఎవరూ దృష్టిపెట్టడం లేదని.. అందుకే ఊరి విడిచి వెళ్లిపోతున్నట్టు చెబుతున్నారు. గ్రామంలో హెల్త్ క్యాంపు పెట్టి.. రక్త నమూనాలు సేకరించి జ్వరాలకు కారణం ఏంటో చెప్పాలని ములుగు జిల్లా ప్రజలు కోరుతున్నారు. లేకపోతే మూఢ నమ్మకాలతో జంగాలపల్లి గ్రామం ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేస్తున్నారు.

# చేపల పెంపకానికి ప్రత్యేక కార్యాచరణ
# ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండల పరిధిలోని పలుగు చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,మత్స్యకార అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు,సొసైటీ డైరెక్టర్లతో కలిసి 100% సబ్సిడీతో చేప పిల్లలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.

చేప పిల్లలు ఎంత ఉత్పత్తి జరిగితే అంతమేర మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. దేవరకొండలో అన్ని మండలాల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమన్నారు. చేపపిల్లల పంపిణీ వల్ల భవిష్యత్‌లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురువాలని ఆకాంక్షించారు. అన్ని మండలాల్లో జిల్లా మత్స్యశాఖ తరుపున చేపల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతీ చెరువుకు మూడు రకాల చేప పిల్లలు ఇస్తున్నామన్నారు. దేవరకొండలో సమృద్ధిగా చెరువులు, కుంటలు పెద్దగా ఉన్నాయని చేపల పెంపకానికి దేవరకొండ ప్రాంతం ఎంతగానో ఉపయోగపడుతుందని, మత్స్యకారులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించేసిందని అన్నారు. ఎదుగుతున్న నాయకులను ఏ తరహాలో చూస్తారో అదే తరహాలో చేపలను పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. గత ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడీయ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,తెర సత్యనారాయణ రెడ్డి, కాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్ర రెడ్డి, రామలింగం, శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జగన్ మోహన్, భూతం సైదులు, దామోదర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నిలం శ్రీనివాస్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలకృష్ణ, FDO మారయ్య, డైరెక్టర్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదులు, యువ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## దేవాలయ నిర్మాణానికి రూ. 100009/ విరాళం

- దాతృత్వవము చాటుకున్న వడ్తే రమేష్ నాయక్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం 18 వ వార్డ్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ రూ. 1,00,009/(ఒక లక్ష తొమ్మిది రూపాయలు) విరాళం అందజేశారు.నిర్మాణంలో ఉన్న గుడిని పరిశీలించి, దేవాలయ నిర్మాణ కమిటీకి ఈ విరాళం అందజేశారు. దాతృత్వం చాటుకున్న రమేష్ నాయక్ కి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు. రమేష్ నాయక్ కుటుంబముకు శ్రీ అభయ ఆంజనేయ స్వామి కృపతో మంచి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని కమిటీ సభ్యులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వి. అంజి గౌడ్, అంబటి ఇస్తరి, పున్న ఓంకారం, లోకేష్,శంకర్, మహేష్‌గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికలపై దేవరకొండ బిజెపి సమావేశం



**జయభేరి, దేవరకొండ :**

సంస్థాగత ఎన్నికల్లో భాగంగా దేవరకొండ బిజెపి నగర అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం నగర సంస్థాగత ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జి చెనమోని రాములు,నగర ఇంచార్జీ వానం నరేంధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మండల సభ్యత్వ ఇంచార్జి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇప్పటి వరకు దేవరకొండ నగరంలో 5000 సాధారణ సభ్యత్వాలు,35 క్రియాశీల సభ్యత్వాలు అయ్యాయని తెలిపారు. 8000 సాధారణ సభ్యత్వాలు టార్గెట్ గా పనిచెయ్యాలి అని సూచన చేశారు. అనంతరం ఎలిజిబిలిటీ వచ్చిన అన్ని బూతులలో బూత్ కమిటీ ఎన్నికల నిర్వహించాలని సూచించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో నగరంలోని ప్రతి వార్డులో బిజెపి జండ ఎగర వెయ్యాలని, ఈ విధంగా బూత్ కమిటీ ఎన్నికలు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, బిజెపి జిల్లా కార్యదర్శి వాస్కుల సుధాకర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ చండీశ్వర్, ఎస్టి మోచ అసెంబ్లీ కన్వీనర్ బిక్షపతి నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శులు జల్ల భాస్కర్, సముద్రాల సహదేవులు, గంజి హరి, అప్పం అజయ్, కాసుల శంకరయ్య, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోడస్ కంపెనీ నిర్మాణ పనులు ఆపండి..!

- ఎంపీ రఘునందన్ రావు కు సన్మానిస్తున్న కర్కపట్ల గ్రామస్తులు

**జయభేరి, మార్కుక్, నవంబర్ 18.**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామస్థులు ఆదివారం హైదారాబాద్ లో ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావుకు శాలువాతో సత్కరించారు అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని పురాతన దేవాలయం మత్తడి మైసమ్మ దేవాలయం భూమి 2 ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతుందని, గతంలో ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్ కోసం గ్రామంలోని భూములను సేకరించి రెండు ఎకరాల భూమి మత్తడి మైసమ్మ కోసం కేటాయించడం జరిగిందని ఇప్పుడు జోధస్ కంపెనీ వారు అక్రమంగా ముత్తడి మైసమ్మ దేవాలయంలో కంపెనీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఆ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి గ్రామస్తులకు న్యాయం చేసే విధంగా పాటుపడాలని ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి, మర్కుక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి, శ్రీశైలం, రాళ్ల బండి బాలకృష్ణ, పంజా మధు,సాయికిరణ్,మహేందర్,ఉదయ్, బైరగోని నర్సింలు,మధు, నర్సింలు, కర్కపట్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## బస్సు సౌకర్యం లేక ఇబ్బంది

- రేకులగడ్డ గ్రామ ప్రజలు

**జయభేరి, చందంపేట :**

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మారుమూల గ్రామాలలోనూ ప్రతి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మా దేవరకొండ నియోజకవర్గం లోని రేకులగడ్డ యాపలాపయ తండా చౌటుట్ల నేరుట్ల మొదలగు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక మహిళలు ఆటోలలో కమాండర్ జీపులలో ఒక దాంట్లో 20 నుండి 30మంది చొప్పున ప్రమాదాలకు ఎదురెళుతూ ప్రయాణిస్తున్నారు కాగా అక్కడి ప్రజలు కొండ ప్రాంతం అయినందున ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించవలసిన దుస్థితి ఈ విషయంపై స్థానిక డిపో మేనేజర్ గారికి రెండు మూడుసార్లు వినతి పత్రం అందించిన లాభం లేకపాయే మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో అందరూ మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తుంటే మా ప్రాంత మహాలక్ష్మి లకి ఉచిత ప్రయాణ భాగ్యం కలిగేది ఎప్పుడు దయచేసి స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ దీనిపై చొరవ తీసుకొని తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాల్సిందిగా కోరిన బాణావత్ రవి కుమార్ నాయక్ రేకులగడ్డ.

## వరి కొయ్యలను కాల్చొద్దు.. సూక్ష్మజీవులు చనిపోతాయి

- గజ్వేల్ డివిజన్ వ్యవసాయ అధికారి బాబునాయక్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 18 :**

వరి పంట కోసిన తర్వాత వరి మొదలను కాలపెట్టొద్దని వరి మొదలు కాలబెడితే భూమిలో ఉండే వివిధ రకాల కోట్ల సూక్ష్మజీవులు కాలిపోతాయని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ అధికారి బాబు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిని సారవంతం చేయటంలో ఈ సూక్ష్మజీవులు పొల్పడుతాయని మొక్కలకు అన్ని రకాల పోషక పదార్థాలు అందించడంలో వీలుపడుతుందని తెలిపారు. మొక్కల వేరగాలు మరియు సేంద్రియ పదార్థాలు భూమిలో కుళ్ళిపోవుటకు విశ్వక్షను తోడ్పడతాయని తెలిపారు. భూమిలో ఉదజన సూచిక తటస్థంగా ఉంచి అన్ని రకాల పంటలకు పండటానికి తోడ్పడతాయి అన్నారు. భూమిని గుల్లాగా మార్చి నీరు మరియు గాలి మొక్కలకు అందిస్తానన్నారు. భూమిలో ఎరువులు చలినప్పుడు అవి మొక్క తీసుకునే విధంగా మార్చుటకు సూక్ష్మజీవులు తోడ్పడతాయి తెలిపారు. సూక్ష్మజీవులు పంటపై చెడపుడు రాకుండా కాపాడుతాయని ఒక్కసారి వరి దుబ్బలను భూమిలో కలియబెట్టి మొరిగేటట్టు చేస్తే ఎకరానికి 1000 డాక్టర్ డబ్బాల సేంద్రియ పదార్థాలు భూమిలో వేసినట్లు అవుతుందని అన్నారు ఒకసారి పొలాన్ని కాలబెడితే వ్యవసాయం పాతిక సంవత్సరాలు వెనక పోతుందని గుర్తు చేశారు. వారి మొదలను కాల్చొద్దంటూ వారు తగిన చర్యలు సూచనలు చేశారు.





## ఆర్టీసీ లక్కీ డ్రా విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన డిఎం




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించి లక్కీ డ్రా ద్వారా ఎంపికైన మహిళా ప్రయాణికులకు ఆదివారం డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి వీనస్ రెడ్డి(శాంతి గూడెం)కి, ద్వితీయ బహుమతి అభిత శ్రీ(గిరిజానగర్ తండ)కి, తృతీయ బహుమతి పల్లవి(దేవరకొండ)కి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులలో లక్కీ డ్రా ద్వారా ప్రతి 15 రోజులకు ఓసారి ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేస్తాం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తంగేళ్ళపల్లి ప్రభాకర్



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 18 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తున్నారని కొల్గుర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తంగేళ్ళపల్లి ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొల్గుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. ఈ గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొల్గుర్ గ్రామంలో సర్పంచ్ ఎంపీటీసీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనకు ప్రజలు భ్రమరథం పడుతున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కుడా చైర్మన్ ఇనుగాల

- పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

**జయభేరి, పరకాల, నవంబర్ 17:**

ఈనెల 19 మంగళవారం వరంగల్ నగర పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల శ్రీ రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో హనుమకొండ బాల సముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో సభా స్థలి ప్రాంతాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గార్లతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి కాళోజీ కళాక్షేత్రం, గ్రౌండ్ ఆవరణను కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సభకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తాణాజీ వాకడే, కుచన రవలి, పుల్లా పద్మావతి, కుడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వివాహ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో పగిడిమర్రి సత్యమూర్తిసుమతి దంపతుల కూతురుఅల్లుడు ప్రియసాయిరాం దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీమహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో ఈ రోజు వృద్ధ మాతలకు స్వీట్స్, భోజనాలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మాతలు దాతలను శతమానం భవతి అని దీవించినారు. సత్యమూర్తి మాట్లాడుతూ పుట్టినరోజు వివాహ మహోత్సవం రోజు కేకులు కట్ చేయడం కాకుండా అనవసరం ఖర్చులు చేయకుండా వృద్ధులకు బీదవారికి ఒకరోజు భోజనం పెడితే కలిగే ఆనందం చాలా తృప్తిగా ఉంటుంది వారికి మనం సహాయం చేసిన వారం అవుతాము అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దాత తండ్రి పగిడిమర్రి సత్యమూర్తి, పంగునూరు లింగయ్య, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, అంకం చంద్రమౌళి, ఆశ్రమం అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి, కేర్ టేకర్ జానకి తదితరులు పాల్గొన్నారు.



## మీ ప్రభుత్వంలో ఏం చేశారో తెలవదా...!

- గత ప్రభుత్వంలో రైతుల వేల భూములు గుంజుకొని నడిరోడ్డున పాలు చేశారు.
- కొండపోచమ్మ,మల్లన్నసాగర్ కోసం భూములు సేకరించలేదా...!
- ములుగు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా..

**జయభేరి, ములుగు, నవంబర్ 18 :**

బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టుల పేరిట రైతుల వద్ద వేల ఎకరాల భూములు గుంజుకుటే ఏ అధికారిని వేలెత్తి చూపలేదని భూ నిర్వాసిత రైతులను రోడ్డు పాలు చేశారని ములుగు మండల సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా ఆరోపించారు. ఈ సందర్భంగా వారుఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఫార్మా ఇండస్ట్రీ భూముల కోసం వికారాబాద్ జిల్లా లగచర్లకు వెళ్తే కలెక్టర్ పై దాడికి బిఆర్ఎస్ నాయకులే కుట్ర పని చేశారని వారు మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల నుండి భూములు గుంజుకుంటే ఏ ఒక్క అధికారిని కూడా చీమ చిటుక్కుమన్నట్టు చేయలేదని ఇప్పుడు ప్రగల్బాలు పలకడం ఎంతవరకు సమాజం అని వారు తెలిపారు. ఏ ప్రాంతంలోనైనా ఇండస్ట్రీస్ పడితే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.

## గౌతంరెడ్డి కథలు ఇన్నిన్ని కాదయా



**జయభేరి, విజయవాడ, నవంబర్ 17:**

విజయవాడ వైఎస్ఆర్‌సీపీ నేత పూనూరు గౌతం రెడ్డి పరారీలో ఉన్నారు. ఆయనను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఉమామహేశ్వర శాస్త్రి అనే వ్యక్తిని సుపారీ హత్య చేయించేందుకు గౌతంరెడ్డి కుట్ర పన్నారని కేసు నమోదు అయింది. ఉమామమహేశ్వర శాస్త్రి ఇంటిని కబ్జా చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఆయనను చంపేయాలని గౌతంరెడ్డి కుట్ర పన్నారని పోలీసులు గుర్తించారు. రెక్కీ నిర్వహించిన ఇద్దరిని పట్టుకున్నారు. ఇద్దరూ ఆయన దగ్గర పని చేసేవారు. పూనూరు గౌతంరెడ్డి విజయవాడలో కార్మిక సంఘం నేత అని చెప్పుకుంటూ ఉంటారు. అయితే ఆయన రౌడీయిజం, దందాలు చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎప్పటి నుంచో ఆయనకు నేర చరిత్ర ఉంది. దాదాపుగా 42 కేసులు ఆయనపై ఉన్నాయి. అందులో హత్య కేసులు కూడా ఉన్నాయి. రౌడీషీట్ కూడా ఉండేది. ఇన్ని కేసులు ఉన్నప్పటికీ వైసీపీ హయాంలో అనూహ్యంగా రౌడీషీట్ ఎత్తేశారు. దీనిపై పోలీసు శాఖలోనే విస్మయం వ్యక్తమవుతోంది. విజయవాడ కమిషనర్ రాజశేఖర బాబు ఈ అంశం తెలిసిన తర్వాత ఏ కారణాలతో రౌడీషీట్ ఎత్తేశారో విచాణ చేయిస్తున్నామని తెలిపారు. గౌతంరెడ్డి గతంలోనూ ఉమామహేశ్వర శాస్త్రిపై దాడులు చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఉన్న సమయంలో ఆయన పోలీసులను ఆశ్రయించినా ఎలాంటి కేసులు నమోదు చేయలేదు. దాంతో బిక్కు బిక్కుమంటూ గడుతున్నారు. తాజాగా ఆయన మరోసారి తన అనుచరులతో అదే పని చేయడంతో పోలీసుల్నిఆశ్రయించారు. పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. గౌతం రెడ్డి గతంలో వంగవీటి రంగాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయనపై ఓ వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. కానీ ఆయనకు పార్టీలో ప్రాధాన్యత తగ్గలేదు. వైసీపీ ప్రభుత్వంలోనూ ఆయనకు పదవులు లభించాయి. ఓ సారి వైసీపీ తరపున ఎన్నికల్లో పోటీ చేశారు. ఆయన జగన్, అవినాష్ రెడ్డిలకు సమీప బంధువుగా ప్రచారం ఉంది. జగన్‌తో ఉన్న బంధుత్వం కారణంగానే ఆయన కు వైసీపీలో పదవులు దక్కుతాయని అంటున్నారు. తాజాగా ఈ సుపారీ హత్యకు సంబంధించి కేసు వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన గండూరి ఉమామహేశ్వర శాస్త్రి.. తన తల్లి పేరిట ఉన్న 325 గజాల స్థలాన్ని గౌతమ్ రెడ్డి ఆక్రమించారన్నది ప్రధాన ఆరోపణ. 2017 లోనే దీనిపై ఉమామహేశ్వర శాస్త్రి అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అధికారులు గౌతమ్ రెడ్డికి నోటీసులు అందించారు. కానీ గౌతమ్ రెడ్డి మాత్రం కోర్టును ఆశ్రయించారు. ఇంతలో వైసీపీ అధికారంలోకి రావడం.. ఆ ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిపోయింది. అయితే తన ఆస్తిని ఆక్రమించారని ఉమామహేశ్వర శాస్త్రి సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. అయితే దీనిని సహించలేకపోయిన గౌతంరెడ్డి ఉమామహేశ్వర శాస్త్రిని హత్య చేయాలని ఓ గ్యాంగ్ తో సుపారి మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే శాస్త్రి ఇంటి వద్ద అక్టోబర్ 31న రెక్కీ నిర్వహించారు. నవంబర్ 6న హత్యకు ప్రయత్నించారు. అయితే దీనిపై సమగ్ర దర్యాప్తు చేసిన పోలీసులకు.. గౌతమ్ రెడ్డి సూత్రధారి అని తేలింది. ఈ వ్యవహారంపై టీడీపీ ఎక్స్ వేదికగా స్పందించింది. 'తన సైకోబాస్ బాబాయిని లేపేసిన అనుభవం నుంచి పాఠాలు నేర్చుకుని.. 25 లక్షల సుపారీ ఇచ్చి.. విజయవాడలో బ్రాహ్మణుడిని చంపాలని ప్లాన్ చేశారు జగన్ ప్రియ శిష్యుడు గౌతమ్ రెడ్డి. దానిని పసిగట్టి పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న గౌతమ్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు' అని పోస్ట్ చేసింది. ఈ పోస్టు ఇప్పుడు విపరీతంగా వైరల్ అవుతోంది.

## ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ బాధ్యతలు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 17:**

హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ ఇబ్బందుల నియంత్రణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లను నియమించడంపై దృష్టిపెట్టాలని, ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా ప్రయోగాత్మకంగా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాన్స్‌జెండర్లను నియమించడంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గతంలో నిర్ణయించిన విధంగా తొలిదశలో రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్ల సేవలు వినియోగించాలని సూచించారు. సిగ్నల్ జంపింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వెళ్లే వారిని నిరోధించేందుకు హోమ్ గార్డుల తరహాలో ట్రాన్స్‌జెండర్ల నియమించాలని చెప్పారు. నగరంలో నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భాల్లోనూ వారి సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా తాగి వాహనాలు( డ్రంక్ అండ్ డ్రైవ్) నడపే వారి సంఖ్యను తగ్గించవచ్చన్నారు. ట్రాన్స్‌జెండర్స్‌కు ఒక గుర్తింపు నివ్వడంతో పాటు వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. హోం గార్డ్ తరహాలో జీత భత్యాలు సమకూర్చేలా విధి విధానాలతో పాటు ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను రూపొందించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా ప్రయోగాత్మకంగా నిర్ణయాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# బోడుప్పల్లో ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి 300వ వారం జ్ఞానమాల

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి
- అంబేద్కర్ కు నివాళులర్పించిన తోటకూర వజ్రేష్ యాదవ్, మేయర్ అజయ్ యాదవ్
- నత్తి మైసయ్యను అభినందించిన వివేక్ వెంకటస్వామి



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి 300వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి, ఇతర కార్పొరేటర్లు నాయకులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు వివేక్ వెంకట్ స్వామి, తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తన జీవితాన్ని ధారపోసి భారత దేశానికి రాజ్యాంగాన్ని వరంగా అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, రాజ్యాంగబలితంగానే ప్రతి ఒక్కరం స్వేచ్ఛగా, ఆనందంగా బ్రతకగలుగుతున్నామని అలాంటి మహనీయుని ఆశయాల కోసం, ఆకాంక్షల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి మన హక్కులను, విధులను, రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ అంశాలను అర్థం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా 300 వారాలుగా ప్రతివారం జ్ఞానమాల సమర్పిస్తు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న నత్తి మైసయ్యను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుక్యా సుమన్, చీరాల నరసింహ, బొమ్మక్ కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మకు రమేష్, గుర్రాల వెంకటేష్ యాదవ్, దానగళ్ళ యాదగిరి, లోకేష్, చంటి, దానగళ్ళ నవీన్, బహుజన ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షుడు ఇటుకల రవీందర్, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు రాపోలు శంకరయ్య, అనిల్ కురుమ, బండారి సాయి, గరుగుల యాకయ్య, యేసు రాజు, ఏ రాజేష్ బృందం, భవన నిర్మాణ కార్మికులు మాధవ్, లక్ష్మీనారాయణ, సవరపు బయన్న, స్థానిక నాయకులు, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అలోచన విధానమే ఈ దేశాభివృద్ధికి కొలమానం

- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడి హక్కులు సాధించిన మహనీయుడు అంబేద్కర్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**జయభేరి, మేడిపల్లి :**

ఈ దేశాభివృద్ధికి కొలమానం అంబేద్కర్ అలోచన విధానమేనని అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితానికి త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ అశయ సాధన సమితి అంబేద్కర్ జ్ఞాన మాల 300 వారానికి చేరిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అలోచన విధానమే ఈ దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అశయ సాధమ సంఘం అధ్యక్షుడు నత్తి మైసయ్య బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు బొమ్మ కళ్యాణ్, చీరాల నర్సింహా, భూక్యా సుమన్ నాయక్ గారు, దాన గళ్ళ యాదగిరి, గుర్రాల వెంకటేష్ యాదవ్, బొమ్మకు రమేష్, తదితరులు పాల్గొన్నారు



## నవంబర్ 29న ఏపీకి మోడీ

**జయభేరి, విశాఖపట్టణం, నవంబర్ 17:**

నవంబర్ 29న ఆంధ్రప్రదేశ్ వస్తున్న ప్రధానమంత్రి మోదీ విశాఖ కేంద్రంగా భారీ పెట్టుబడుల పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయబోతున్నారు. ఈ పార్క్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌కు 80 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. విశాఖలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా జరగబోతోందని అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌తో పాటు గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ఏర్పాటుకు భూమిపూజ చేస్తారని పేర్కొన్నారు. ఈ మూడు ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 1200 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ ప్రాజెక్టుల కారణంగా వచ్చే నాలుగేళ్లలో 48 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. విశాఖలోని పూడిమడకలో ఎన్టీపీసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. మూడు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయనున్నారు. 84,700 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫాక్చరింగ్ జోన్లు వస్తాయని... విండ్, సోలార్ హైబ్రిడ్ పంప్డ్ స్టోరేజీకి కావాల్సిన 20 గిగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయొచ్చని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టులో ఏపీ జెన్‌కోకు 50 శాతం భాగస్వామ్యం ఉంది. సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుతో రూ.65వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందం గురించి కూడా చంద్రబాబు వివరించారు. వీటితోపాటు విశాఖలో టాటా గ్రూప్ పెట్టుబడులు పెట్టబోతోందన్నారు. అక్కడ ఐటీ ప్రొఫెషనల్స్ తయారు చేస్తుందని వెల్లడించారు. ఎల్‌జీ సంస్థ కూడా పెట్టుబడులకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. 2014 19 మధ్య 227 ఎంవోయూలు జరిగినా వైసీపీ ప్రభుత్వం చర్యల కారణంగా వాళ్లు పెట్టుబడులు పెట్టలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ప్రధానమంత్రి రానున్న సందర్భంగా గ్రాండ్ వెల్కమ్ చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. విశాఖ రైల్వే జోన్ శంకుస్థాపన కూడా మోదీ చేతుల మీదుగా చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు ఢిల్లీ వెళ్తున్న చంద్రబాబు ఈ విషయంపై క్లారిటీ తీసుకోనున్నారు. ఇప్పటికే రైల్వే జోన్‌కు కావాల్సిన భూమిని కూడా రైల్వే శాఖకు ప్రభుత్వం అప్పగించింది. శంకుస్థాపన ప్రక్రియ పూర్తి అయితే పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

- నియోజకవర్గ స్థాయి సమావేశంలో కార్యకర్తలకు పిలుపు
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 17:**

ఈనెల 19న హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి బూతు స్థాయిలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భారీ బహిరంగ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గ్రామస్థాయి నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కాకతీయ టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలోనే నూతన విద్యా విధానం, ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్ & కాస్మోటిక్ చార్జీలను పెంపు చేసిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ కాలంలో చేసిన అభివృద్ధి కేవలం 9 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా, మేనిఫెస్టోలో లేని వాటిని కూడా అమలు చేసామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదుక ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు.

## ఢిల్లీలో ఆన్ లైన్ క్లాసులు

పతాక స్థాయికి చేరిన కాలుష్యం

**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 17:**

దేశ రాజధాని ఢిల్లీలోని అన్ని ప్రాథమిక పాఠశాలలను మూసివేశారు. ఢిల్లీలో పెరుగుతున్న కాలుష్యం కారణంగా అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఆన్‌లైన్ తరగతులు మాత్రమే జరుగుతాయని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ట్వీట్ చేశారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. తదుపరి సూచనల వరకు ఢిల్లీలోని ప్రాథమిక పాఠశాలల్లో ఆన్‌లైన్ తరగతులు నడుస్తాయని సీఎం అతిషి వెల్లడించారు. ఢిల్లీలో గాలి నాణ్యత చాలా తక్కువ స్థాయికి చేరుకుంది. ఢిల్లీ ఏక్యూఐ స్థాయి నవంబర్ 14న 400 దాటింది. ఈ స్థాయి కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ నవంబర్ 15 నుంచి గ్రేప్3ని అమలు చేయాలని నిర్ణయించింది. దీని కారణంగా, కాలుష్యం అదుపులోకి వచ్చేవరకు నిర్మాణ సంబంధిత పనులు నిలిచిపోనున్నాయి. భవనాల కూల్చివేత, మైనింగ్‌కు సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాలు నిలిచిపోతాయి. ఢిల్లీలోని ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని, ఆన్‌లైన్ మోడ్‌లో తరగతులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాలుష్య స్థాయిలు పెరుగుతున్నందున తదుపరి సూచనల వరకు ఢిల్లీలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు ఆన్‌లైన్ తరగతులను ప్రారంభిస్తామని ఢిల్లీ సీఎం అతిషి గురువారం సాయంత్రం సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. గత రెండు రోజులుగా ఢిల్లీలో కాలుష్య స్థాయి అత్యంత దారుణమైన స్థాయి నుంచి తీవ్ర స్థాయికి చేరుకుంది.

## నటి కస్తూరికి రిమాండ్

**జయభేరి, చెన్నై:**

తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో సినీ నటి కస్తూరికి ఈనెల 29 వరకు రిమాండ్ విధిస్తూ చెన్నై ఎగ్మూర్ కోర్టు ఆదివారం ఆదేశాలిచ్చింది. దాంతో ఆమెను చెన్నై శివారులోని పుళల్ కేంద్ర కారాగారానికి తరలించారు. తెలుగు వారిని, మహిళలను కించపరిలా అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కస్తూరిపై తమిళనాడులో ఆరు కేసులు నమోదయ్యాయి. దాంతో కొద్ది రోజులుగా అజ్ఞాతంలో ఉన్న ఆమెను హైదరాబాద్‌లో శనివారం రాత్రి అరెస్టు చేశారు. అక్కడి నుంచి ఆదివారం ఉదయాన్నే చెన్నై తీసుకొచ్చారు. చింతాద్రిపేట పోలీసు స్టేషన్‌లో విచారణ అనంతరం ఎగ్మూర్ కోర్టు న్యాయమూర్తి రఘుపతి రాజ ముందు హాజరు పరిచారు. రిమాండ్ విధించడంతో భద్రత నడుమ కారాగారానికి తరలించారు.






# ఇక నుంచి ఆ పాత్రలకు దూరం!

ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్' చిత్రంతో మంచి విజయాన్ని దక్కించుకుంది పంజాబీ భామ మీనాక్షి చౌదరి. గృహిణి పాత్రలో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది. అయితే గత కొంతకాలంగా వరుసగా భార్య పాత్రల్లో నటిస్తున్నానని, కొంతకాలం పాటు ఆ తరహా క్యారెక్టర్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నానని చెప్పింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "లక్కీ భాస్కర్' చిత్రంలో నా నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. అయితే కొంతమంది మాత్రం కెరీర్ ఆరంభంలో హౌస్‌వైఫ్ పాత్రలు చేయకపోవడమే బెటర్ అని, అందుకు చాలా సమయం ఉందని సలహా ఇచ్చారు. ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా నేను ఆ క్యారెక్టర్‌ను ఎంతగానో ఇష్టపడి చేశాను. అయితే రాబోవు కొన్నేళ్ల పాటు ఆ తరహా క్యారెక్టర్స్ చేయొద్దని నిర్ణయించుకున్నా. త్వరలో నేను ఓ యాక్షన్ సినిమా చేయబోతున్నా. అందులో పోలీస్ క్యారెక్టర్‌ను పోషిస్తున్నా. కెరీర్‌లో తొలిసారి పోలీస్ అధికారి పాత్రను చేయడం ఎక్సైయిటింగ్‌గా అనిపిస్తున్నది. నన్ను సరికొత్త ఇమేజ్‌లో ఆవిష్కరించే చిత్రమవుతుంది' అని చెప్పింది.

# కెరియర్‌లోనే తొలిసారి..

కోలీవుడ్ స్టార్ సూర్య నటించిన చిత్రం కంగువ. పీరియాడికల్ యాక్షన్ మూవీని దర్శకుడు సిరుత్తై శివ తెరకెక్కించారు. ఈ భారీ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ నెల 14న విడుదల ఈ చిత్రానికి మిశ్రమ స్పందన వస్తున్నది. ఇక మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటించాడు. హీరోయిన్‌గా హాట్‌బ్యూటీ దిశా పటానీని నటించింది. కంగువ మూవీ కోసం దిశా పటానీ కళ్లు చెదిరేలా రెమ్యునరేషన్ తీసుకున్నది. ఈ మూవీలో దిశా పటానీ తన నటనతో ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. గతంలో వచ్చిన చిత్రాల్లోనూ నటనతో ఆకర్షించలేకపోయింది. కేవలం అందాల ఆరబోతను చూసే ఆమెకు ఛాన్స్ ఇస్తున్నారంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇక మూవీ కోసం కోసం దిశ రూ. 5కోట్లు రెమ్యునరేషన్ వసూలు చేసింది. గతంలో ఏ సినిమాకు తీసుకోని విధంగా కంగువా మూవీకి భారీగా ఫీజు వసూలు చేసిందని టాక్ వినిపిస్తున్నది.





# అక్టోబర్ 2న కాంతారా చాప్టర్ 1

రెండేళ్ల క్రితం కన్నడలో రూపొంది, తెలుగులో అనువాదమైన 'కాంతార' చిత్రం ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో కేవలం 16కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం దాదాపుగా 450కోట్ల వసూళ్లు రాబట్టి, కన్నడ సినిమా ఖ్యాతిని పెంచింది. తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సినిమాకు బ్రహ్మరథం పట్టారు. ప్రస్తుతం ఈ సినిమాకు ప్రీక్వెల్‌గా 'కాంతార చాప్టర్ 1' రూపొందుతున్న విషయం తెలిసిందే. కదంబుల కాలంలో సాగే కథాంశంతో ఈ సినిమా ఉండనుందని తెలుస్తున్నది. రిషబ్‌శెట్టి దర్శకత్వంలో హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కింగరదూర్ నిర్మిస్తున్న ఈ భారీ పీరియాడిక్ డివోషనల్ యాక్షన్ థ్రిల్లర్ శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. దేశవాప్తంగా భారీ అంచనాలున్న ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందా అని సినీ అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఎట్టకేలకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను చిత్రబృందం ప్రకటించింది. వచ్చే ఏడాది అక్టోబర్ 2న 'కాంతార చాప్టర్ 1'ని విడుదల చేయనున్నట్టు ఆదివారం మేకర్స్ ప్రకటించారు. జయరామ్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఎన్టీఆర్ కూడా నటిస్తారని గతంలో వార్తలొచ్చాయి. రిషబ్ ప్లాన్ చేస్తే 'కాంతార'లో భాగం అవ్వడానికి తనకేం అభ్యంతరం లేదని తారక్ కూడా అన్నారు. మరేమవుతుందో చూడాలి.



# క్రైమ్‌ని కళ్లకు కట్టాడు

"మనం ఫైనాన్షియల్ క్రైమ్ గురించి వింటూ ఉంటాం. ఎలా జరుగుతాయో తెలీదు. ఈ సినిమాలో వాటిని దర్శకుడు కళ్లకు కట్టాడు. ఈ కథలో రెండు ప్రపంచాలుంటాయి. ఒకటి బ్యాంక్ ప్రపంచం, రెండోది గ్యాంగ్‌స్టర్ ప్రపంచం. ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తా." అని హీరో డాలీ ధనంజయ్ తెలిపారు. సత్యదేవ్‌తో కలిసి ఆయన నటించిన యాక్షన్ ఎంటైర్టెనర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకుడు. ఎస్.ఎన్.రెడ్డి, ఎస్.పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మాతలు. నవంబర్ 22న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా డాలీ ధనంజయ్ ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 'వాణిజ్యవిలువల కలబోత ఈ చిత్రం. సత్యదేవ్‌తో నటించడం ఓ గొప్ప అనుభూతి. ఇందులో ప్రతి పాత్ర కీలకమే.' అని చెప్పారు. రవి బస్రూర్ సినిమాకు కొత్త సౌండ్ ఇచ్చారనీ, నిర్మాతలు పాషన్‌తో తీసిన ఈ సినిమా తప్పక సక్సెస్ అవుతుందని డాలీ ధనంజయ్ నమ్మకంగా చెప్పారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com